www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 15 ఏప్రిల్ 2025
5
వైఎస్ఆర్



ప్రయివేట్ ఉపాధ్యాయులకు సెలవులు వర్తించవా?

ప్రజాశక్తి - కడప అర్బన్ : జిల్లాలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం నేషనల్ హాలిడే గా ప్రకటించినప్పటికీ ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థలలో ఉపాధ్యాయులకు సెలవులు ఇవ్వకుండా వాళ్లతో ఇతర కార్యక్రమాల రూపంలో చాకిరి చేయించుకుంటున్నారని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు కేవలం విద్యార్థులకు సెలవులు ప్రకటించి అందులో పని చేస్తున్నటువంటి ఉపాధ్యాయులకు సెలవులు ఇవ్వకుండా వారితో కర్ర పాపు, ఇతర వర్క్ పేరుతో స్కూళ్లకు రప్పించి సెలవులు వర్తింప చేయకుండా పనిచేసే స్కూళ్లను తెలిపారు. చాలీచాలని జీతాలు ఇస్తూ కనీసం సెలవులు దినాలైనా వాళ్లకు సెలవులు వర్తింప చేయకుండా వెట్టిచాకిరి చేయించే విధంగా జిల్లాలోని విద్యాసంస్థలు ఉన్నాయని పేర్కొన్నారు. విద్యాశాఖ అధికారులు నిబంధన విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని, లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని పేర్కొన్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం

- మూడు వాహనాలు ఢీకొన్న ఘటనలో ముగ్గురు మృతి
- ఇద్దరికి తీవ్ర గాయాలు
- గాయపడిన వారిని కడప రిమ్స్‌కు తరలింపు
- మెరుగైన వైద్యం అందించాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆదేశం



వాహనంలోనే చిక్కుకుపోయిన మృతదేహాలు

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

మండలం పరిధిలోని నడింపల్లి వద్ద కడప -చెన్నై ప్రధాన రహదారిపై ఘోరరోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మూడు వాహనాలు ఢీకొన్న సంఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గాయ పడిన వారిని చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు. పోలీసుల కథనం మేరకు. నంద్యాల జిల్లా కేంద్రంలోని హౌసింగ్‌బోర్డ్ కాలనీకి చెందిన ధర్మారెడ్డి(30), వినోద్ (35) మరో వ్యక్తి ముగ్గురు స్కార్పియోలో తిరుపతి నుంచి సందర్శనకు పయనమయ్యారు. ఒంటిమిట్ట మండలం నడింపల్లె వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న ఆర్‌టిసి ఎలక్ట్రిక్ బస్సును వేగంగా ఢీకొన్నారు. ఈ సంఘటనలో స్కార్పియో వాహనంలోని ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. వాహనం నుజ్జునుజ్జు అయింది. అదే సమయంలో బస్సు వెనుక వైపు వస్తున్న పోలీస్ పెట్రోలింగ్ వాహనం బస్సును తప్పించబోయి రోడ్డుపక్కనున్న చెట్టును ఢీకొంది. వాహనంలో డ్రైవర్‌తోపాటు కానిస్టేబుల్ రఘునాథరెడ్డికి గాయాలయ్యాయి. 108 వాహనంలో వారిద్దరిని చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను కడప రిమ్స్ తరలించారు. విషయం తెలుసుకున్న ఒంటిమిట్ట సిఐ బాబు, ఎస్ఐ శివప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదంపై విచారించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. స్కార్పియో వాహనం అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు పేర్కొంటున్నారు.

మెరుగైన వైద్యసేవలు అందించాలి : మంత్రి మండిపల్లి

నడింపల్లి వద్ద చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు.

12వ పిఆర్‌సి కమిటీ నియమించాలి

- ఆర్థిక బకాయి చెల్లింపులకు రోడ్ మ్యాప్ ప్రకటించాలి
- యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ డిమాండ్



మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

ప్రజాశక్తి - కడప అర్బన్

12వ పిఆర్‌సి కమిటీ నియమించాలని, ఆర్థిక బకాయి చెల్లింపులకు రోడ్డు మ్యాప్ ప్రకటించాలని ఎపి జెఎసి సెక్రటరీ జనరల్, యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ డిమాండ్ చేశారు. యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 నాటికి పిఆర్‌సి గడువు ముగిసినా గత ప్రభుత్వం కమిటీ నియామకం చేపట్టి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల 12వ పిఆర్‌సి కమిటీ పని ప్రారంభం కాలేదని తెలిపారు. గత ప్రభుత్వం నియామక చేపట్టిన చైర్మన్ తన పదవికి రాజీనామా చేశారుని, కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు కావస్తున్నా పిఆర్‌సి కమిటీ నియమించకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వంలో ఆగిపోయిన రూ.25వేల కోట్ల బకాయిల చెల్లింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం రోడ్ మ్యాప్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం చెల్లించాల్సిన 11వ ఆర్‌సి అరియర్స్ డిఎ అరియర్స్, 2022 నుంచి ఇప్పటివరకు ఇఎల్ ఎన్‌క్యాష్‌మెంట్ ఇప్పటివరకు చెల్లించ లేదన్నారు. 2003 డిఎస్‌సిలో నియామకమైన ఉపాధ్యాయులకు సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎంటిఎస్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలన్నారు. వారికి ఉద్యోగ విరమణ వయసు 62 సంవత్సరాల పెంచాలని చెప్పారు. సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.మహేష్ బాబు, జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శి అజాజ్ అహ్మద్, రాష్ట్ర కౌన్సిలర్ డి.కృష్ణారెడ్డి, నాయకులు కరీముల్లా, గోపీనాథ్, ప్రభాకర్, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న అతిధులు, అగ్నిమాపక అధికారులు

ప్రజాశక్తి - కడప అర్బన్

అగ్నిమాపక వారోత్సవాలు ఈనెల 14 నుంచి 20 వరకు నిర్వహించనున్నారు. సోమవారం మెదటి రోజు కడప అగ్నిమాపక కేంద్రంలో అగ్ని ప్రమాదంలో అమరులైన అగ్నిమాపక వీర జవానులను స్మరించుకున్నారు. ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ పీడీ డి. శ్రీలక్ష్మి, కేంద్ర కారాగారం జైలర్ అమర్ బాష, జిల్లా అగ్నిమాపక అధికారి ఐ. ధర్మారావు హాజరయ్యారు. వారోత్సవాల సందర్భంగా కర పత్రాలు విడుదల చేశారు. సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి బసివి రెడ్డి అగ్నిమాపక పరిధిలో 2024-25 సంవత్సరంలో చోటు చేసుకున్న అగ్నిప్రమాదాల గురించి వివరించారు. ప్రమాదంలో ప్రజల ఆస్తి నష్టం రూ.20,483,000 కాగా కాపాడిన ఆస్తి విలువ రూ.99,812,000 అని చెప్పారు. వారోత్సవాలలో భాగంగా రోజూ పాఠశాలలు, కళాశాలలు, ఆస్పత్రులు, పరిశ్రమలు, అపార్ట్‌మెంట్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన ప్రజలను చైతన్య పరుస్తామని తెలిపారు. అనంతరం కడప అగ్నిమాపక కేంద్రంలో వివిధ రకాల పనిముట్ల, పనితీరును వివరిస్తూ ప్రదర్శన నిర్వహించారు. **బద్వేలు** : అగ్నిమాపక వారోత్సవాలను స్థానిక అగ్నిమాపక కేంద్రంలో ఫైర్ ఆఫీసర్ చంద్రుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్‌టిసి డిపో మేనేజర్ నిరంజన్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌శేఖర్ రావు హాజరయ్యారు. ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలు విడుదల చేశారు

బిసి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్
- బిసి భవన్‌కు రూ .20 లక్షల మంజూరుకు హామీ



డాక్టర్ బత్తల స్రవంతిని సత్కరిస్తున్న మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

ప్రజాశక్తి - కడప సిటీ

బిసిల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, బిసిల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం కడప రిమ్స్‌లోని బిసి భవన్‌లో నిర్వహించిన డాక్టర్ బత్తల స్రవంతి అభినందన సత్కార సభలో ముఖ్య అతిథిగా పాల్గొని ఎమ్మెల్యే ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా స్రవంతి అభినందన కార్యక్రమం జరగడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. బిసిల సంక్షేమం కోసం మహాత్మ జ్యోతిరావు పూలే ,సావిత్రిబాయి పూలే మొదలగు సంఘసంస్కర్తలు ఎంతో కృషి చేశారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బిసిల సంక్షేమం కోసం రూ.30 వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించారని చెప్పారు. బిసిలకు సామాజిక రక్షణ చట్టం తెచ్చేందుకు ఉత్తర్వులు ఇస్తారన్నారు. బిసి భవన్‌కు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ నిధుల నుండి రూ. 20 లక్షలు కేటాయిస్తామని సభాముఖంగా హామీ ఇచ్చారు. ఈ నిధులతో బిసి భవన్‌కు భవన్‌కు సకల సౌకర్యాలు చేకూరుస్తామని ఆ నిధులు చాలక పోతే వ్యక్తిగతంగా తాను కూడా సహకరిస్తానని అన్నారు. బిసిలకు ఏ సమస్య వచ్చినా తనను కలుసుకొని పరిష్కరించుకోవాలని అన్నారు. సభా అధ్యక్షులు భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు మాట్లాడుతూ డాక్టర్ బత్తల స్రవంతి అంతర్జాతీయ ఆర్థోపెడిక్ మహిళా సర్జన్ గా 2024వ సంవత్సరానికి అవార్డు అందుకోవడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా స్రవంతికి ఆమె తల్లిదండ్రులు బత్తల లింగమూర్తి, సుజాతలకు శుభాకాంక్షలు తెలియజేశారు తొలుత అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్, జ్యోతిరావు పూలే చిత్రపటాలకు పూలమాలలువేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. అనంతరం బిసి భవన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు శిష్యుడైన పుట్టా సుధాకర్ యాదవ్‌ను పద్యరత్నముల జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు బత్తల లింగమూర్తి, గోవిందు నాగరాజు,పత్తూరు గురుస్వామి, బుర్ర రామాంజనేయులు, ఎం త్రివిక్రమ్ యాదవ్, ఎం శ్రీనివాసులు, తెలుగు లెక్చరర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్, రామ్మూర్తి నాయుడు, అంజి, నగేష్ పాల్గొన్నారు.

గ్రాసం కరువు.. పోషణ బరువు

- గడ్డి కొరతతో రైతుల అవస్థలు
- ట్రాక్టర్ పశుగ్రాసం రూ.25 వేలు పైమాటే
- సబ్సిడీపై దాణా పంపిణీ చేయాలంటున్న పాడి రైతులు



పశువులను పొలాల గట్టులోకి తోలుకుపోతున్న పాడి రైతు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పశుగ్రాసం కొరతతో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ఈసారి వంటలు సరిగా పండకపోగా కొండ గుట్టల్లోనూ తరచూ అగ్ని ప్రమాదాలు చోటుచేసుకోవడంతో గ్రాసం కొరత పట్టిపీడిస్తోంది. దీనికి తోడు పశుగ్రాసం ధర కొండెక్కి కూర్చోవడంతో అంత ధర పెట్టి కొనలేక చాలా మంది పాడి రైతులు జీవాలను అమ్ముకుంటున్నారు. నియోజకవర్గంలో గ్రాసం కొరత తీవ్రమైంది. దీంతో పశుపోషకులు, జీవాల పెంపక దారులు వాటి పోషణకు అవస్థలు పడుతున్నారు. వ్యవసాయం కంటే అధికంగా రైతులు, కూలీలు సన్న జీవాలు (గొర్రెలు, మేకలు), పాడి పశువుల పెంపకం పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. అధిక ధరలకు గ్రాసం కొనలేక పలువురు పాడి రైతులు జీవాలను అమ్మేసుకుంటుండగా చాలా మంది అతికష్టంమీద పశుపోషణ చేస్తున్నారు. పులివెందుల నియోజకవర్గంలో 4390 పాడి రైతులు ఉన్నారు మండలాల వారీగా చూస్తే చక్రాయపేట 960, లింగాల 650, సింహాద్రిపురం 630, పులివెందుల 530, వేముల 520, తొండూరు 410, వేంపల్లి 660 మంది పాడి పై ఆధారపడి ఉన్నారు. గతంలో రైతులు పసుపు పోషణ కోసం వేరుశనగ, జొన్న, కొర్ర తదితర పంటలు సాగు చేసేవారు, కానీ ఈ పంటల సాగు చేయడానికి ఖర్చులు అధి కమవుతుండడంతో ఈ పంటలు వేయడానికి రైతులు ఇష్టపడడం లేదు.

ప్రతి ఏటా ఇదే దుస్థితి

వేసవి రాగానే పొలం గట్లు, సమీప కొండగుట్టలు అగ్నికి ఆహుతి కావడం సర్వసాధరణమైపోయింది. ఈ ఏడాది కూడా అదే పరిస్థితి నెలకొంది. ఎండు గడ్డిని కాల్చివేసే ఉద్దేశంతో పొలం గట్లకు నిప్పుపెట్టేవారు కొందరైతే.. మరికొందరు పశువుల కాపరులు బీడీ కాల్చి ఆర్పకుండా పడేస్తుండటంతో మంటలు వ్యాపించి పొలంగట్లు, గుట్టల్లో గ్రాసం పూర్తిగా కాలిపోయి పశువులకు మేత దొరకని పరిస్థితి నెలకొంది, ఇటీవలి కాలంలో పలుచోట్ల అగ్ని ప్రమాదాల్లో మామిడి, చింత చెట్లు, నిమ్మకాయ చెట్లు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారు.

గ్రాసం ధరకు రెక్కలు

ఒక ట్రాక్టర్ వేరుశనగ కట్ట ధర రూ.25 వేలపైగా ధర పలుకుతున్నట్లు పశువుల యజమానులు చెబుతున్నారు. అదికూడా సూదూర ప్రాంతాల్లో ఎక్కడ లభ్యమైతే అక్కడికి వెళ్లి కొనుగోలు చేసి తీసుకురావాల్సి వస్తోందని వాపోతున్నారు. దీంతో అదనంగా రవాణా ఖర్చులతో పాటు వ్యయ ప్రయాసలకు గురికావాల్సి వస్తోంది. గ్రాసం కొరత తీవ్రస్థాయిలో నెలకొని పాడి రైతులు ఇబ్బందులు పడుతున్నా పశుపోష కులను అదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోడం బాధాక రమని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సబ్సిడీపై గ్రాసం పంపిణీ చేస్తే తమకు ఎంతో ఊరటగా ఉంటుందని రైతులు చెప్పున్నారు.సబ్సిడీపై దాణా పంపిణీ చేసే విషయం పై ప్రభుత్వం నుంచి ఇంతవరకూ మాకు ఎలాంటి సమాచారం లేదు. ప్రస్తుతం పశు బీమా కార్యక్రమం జరు గుతోంది. సబ్సిడీపై పశుగ్రాసం పంపిణీ పై ప్రభుత్వం నుంచి ఏదైనా సమాచారం అందితే వెంటనే పశువుల యజ మానులకు తెలియ పరుస్తామని అధికారులు చెప్తున్నారు.



పశువులకు డాక్టర్ ద్వారా గడ్డి తెచ్చు కుంటున్న రైతు

గ్రాసం లేక ఇబ్బందులు

బీడు పొలంలో గొర్రెలను మేపుదామంటే ఎక్కడా గడ్డిపోచ కూడా లేదు. పొద్దన్నే కొద్ది సేపు జీవాలను అట్లా తిప్పుకొనిరావడం, పశు గ్రాసానికి ఎన్నో ఇబ్బం ఎండ పడ గానే చెట్ల కింద నీడన తోలుకోవడం చేస్తున్నా. మేత లేకపోవడంతో గొర్రెలు కాయడం చాలా కష్టమైపోయింది.

పసుపు పోషణ భారం అవుతుంది

పశుగ్రాసం పెరిగింది పశుపు పోషణ భారం అవుతుంది. వ్యవసాయంలో నష్టాలు వస్తుండడంతో ప్రత్యామ్నాయంగా పాడి పరిశ్రమ ఎంచుకున్నాను ఎనిమిది సంవత్సరాల నుంచి నాలుగు పాడి పశపు పెట్టుకొని జీవనం సాగిస్తున్నాను. పశువుల పోషణకు నెలకు ఒక ట్రాక్టర్ వరిగడ్డి రూ. 25 వేలు అవుతుంది పశుగ్రాసం విపరీతంగా దాణా, గ్రాసం ధరలు పెరగడం వల్ల పశువుల పోషణ భారం అయిందని అమ్మేశాం.

-రాచమల్లు నాగవేణి , బోనాల గ్రామం, లింగాల మండలం

రాయితీపై దాణా ఇవ్వాలి

పశుగ్రాసం కొందమంటే ఒక ట్రాక్టర్ వేరుశనగ కట్టె రూ.25 వేలు పైగా ధర చెబుతున్నారు. గ్రాసం కొని జీవాలు మేపే పరిస్థితి లేదు. కూటమి ప్రభుత్వం స్పందించి పశుపోషకులకు రాయితీపై దాణా పంపిణీ చేయాలి.

- రామచంద్ర, పాడి రైతు, పులివెందుల

రిటైర్మెంట్ వయసు పెంచాలి



నిరసనలో మున్సిపల్ యూనియన్ నాయకులు, ఉద్యోగులు

ప్రజాశక్తి - కడప అర్బన్

కడప కార్పొరేషన్ ఇంజినీరింగ్ విభాగంలో పనిచేస్తున్న ఆప్కాస్ ఉద్యోగులను వయసు రీత్యా తొలగిస్తున్నారని, వీరి రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ గౌరవాధ్యక్షులు మనోహర్ డిమాండ్ చేశారు. సోమవారం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఇంజినీరింగ్ ఉద్యోగులతో కలసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు పోరుబాట పట్టబోతున్నారని తెలిపారు. దీనికి కూటమి ప్రభుత్వమే కారణమని చెప్పారు. 40 సంవత్సరాల నుంచి పంచాయతీ, కార్పొరేషన్ వరకు పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నో ప్రభుత్వాలు వస్తున్నాయి, పోతున్నాయి కానీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏ ప్రభుత్వం అమలు చేసిన పాపాన పోలేదని విమర్శించారు. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పి ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చిన వెంటనే వారిని ఏ విధంగా తొలగించాలని చూస్తున్నారని విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోర్టులు చెప్పినా పట్టించుకోవడం లేదని వాపోయారు. మొన్న ఢిల్లీ కోర్ట్ కూడా పర్మినెంట్ వారితో సమానంగా అవుట్ సోర్సింగ్ వారికి సమానం గా వేతనాలు ఇవ్వాలని తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు. కానీ ప్రభుత్వాలకు మటుకు చీమ కుట్టినట్టుగా లేదని తెలిపారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పర్మినెంట్ కార్మికుల తో పాటు రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్ కింద రూ.3 లక్షలు ఇవ్వాలని తెలిపారు. ఆరోగ్యం బాగా లేని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, రిటైర్మెంట్ అయిన వారి ని అడిసినల్ వర్కగా పోస్ట్ ఇవ్వాలని కోరారు. పిఎఫ్, ఇఎస్ఐ సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం అడిసినల్ కమీషనర్ రాకేష్ చంద్రం కు వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఆయన 60 నుంచి 62 వరకు ఉన్నవారిని తొలగించమని హామీ ఇచ్చారు. 62 సంవత్సరాల పై బడిన వారిని తొలగిస్తామని చెప్పారు. రిటర్మెంట్ బెనిఫిట్స్ అనేది మేయర్, ఎమ్మెల్యే, కమీషనర్ దృష్టి కి తీసుకెళ్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్, కోశాధికారి గోపి, సహాయ కార్యదర్శులు ఆనంద రావు, బ్రహ్మానంద రెడ్డి, పర్మినెంట్ నాయకులు కొండయ్య, నగర నాయకులు శ్యాం బాబు, అజాముద్దీన్ బాషా, రామసుబ్బారెడ్డి,లక్ష్మి రెడ్డి, హనుమంత్ రెడ్డి, హరినాయక్, రాయుడు, సోమిరెడ్డి, లక్షుమయ్య, ప్రసన్న కుమార్, గంగాధర్, రామ మోహన్ రెడ్డి, రామ్ చెన్నయ్య, శరత్, ఆంజనేయులు, ఆరిఫ్, కార్మికులు పాల్గొన్నారు.

విజ్ఞానవంతులైతేనే అభివృద్ధి
- అటవీ రేంజ్ అధికారి కళావతి

ప్రజాశక్తి - కడప అర్బన్

విజ్ఞానవంతులు అయితేనే సమాజంతో పాటు వ్యక్తిగతంగా అభివృద్ధి సాధించే అవకాశాలు ఉంటాయని అటవీశాఖ సిద్ధవటం రేంజ్ అధికారి కళావతి అన్నారు. సోమవారం సిద్ధవటం దిగువపేటలో అంబేద్కర్ నేషనల్ విజన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజర్ మాట్లాడుతూ అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, సమాజంలో గౌరవం పెరుగుతుందని చెప్పారు. నేటి యువతరం రేపటి తరానికి మార్గనిర్దేశకులుగా, ఆదర్శప్రాయంగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలని అప్పుడే వారి కుటుంబం ఉన్నతంగా జీవించే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఎపి కన్స్యూమర్ ఫోరం రాష్ట్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ మద్దల సురేష్ బాబు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలతో ప్రతి ఒక్కరు ముందడుగు వేయాలన్నారు. గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అవేర్నెస్ అసోసియేషన్ జాతీయ చైర్మన్ కొనయ్య మాట్లాడుతూ జ్ఞానంతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని చేసి చూపించిన మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. కడప నగరానికి చెందిన శ్రీకృష్ణ డెంటల్ ఆసుపత్రి ఎమ్‌డి డాక్టర్ బిజేష్ కృష్ణ, అర్జున్ ఆసుపత్రి ఎమ్‌డి డాక్టర్ అవ్వరు అర్జున్, డాక్టర్ శిరీష రాటాల, కులదీప్ ఆస్పత్రి ఎమ్‌డి డాక్టర్ కులదీప్, హేమంత్ చిన్నపిల్లల ఆసుపత్రి ఎమ్‌డి డాక్టర్ హేమంత్ కుమార్, డాక్టర్ సురేష్ మద్దల వైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో స్థానిక నాయకుడు భవనాసి ఓబులయ్య, ఉపాధ్యాయ సంఘం నేతలు పోతురాజు సుభాష్ బాబు, కోటపాటి నరసింహ బాబు, రామచంద్ర, వేద సంఘాల ప్రతినిధులు సువార్తమ్మ,పోతురాజు వెంకటేశ్వర ప్రసాద్, కోటపాటి పెంచలయ్య, బొమ్మన బోయిన రాజా, వీఆర్‌పిల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటపతి పాల్గొన్నారు.

మహిళల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందాలి



డాక్టర్ కల్పనకు వేమన పుస్తకం అందజేస్తున్న స్టెప్ సిఇఒ

ప్రజాశక్తి కడప అర్బన్

మహిళల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందాలని ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ కల్పన పేర్కొన్నారు. సోమవారం యుటిఎఫ్ కార్యాలయంలో మార్పు కోసం మహిళ కమిటీ ఆధ్వర్యంలో మహిళా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగం లోని 51ఎ (హెచ్) ప్రకారం ప్రతి ఒకరు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని తెలిపారు. ఫలితంగా కుటుం బమంతా శాస్త్రీయ దృక్పథంతో ఉంటుందని చెప్పారు. దీనివల్ల అన్ని రంగాల్లో దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. స్టెప్ సిఇఒ సాయి గ్రేస్ మాట్లాడుతూ మహిళా సాధికారత కలిగి ఉండడం వల్ల ఆర్థికంగా సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరూ చదువుకోవాలని పిలుపునిచ్చారు. చదువుకోవడం ద్వారా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తారని తెలిపారు. మహిళా సదస్సు నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. న్యాయవాది ఉదయశ్రీ మాట్లాడుతూ మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. శ్రామిక మహిళలు ఎదుర్కొనే సమస్యల పైన చట్టాల ద్వారా ఏ విధంగా పరిష్కరించుకోవచ్చు వివరించారు. మహిళలకు రాజ్యాంగం పురుషులతో సమానంగా అన్ని హక్కులు కల్పించిందని తెలిపారు. కొన్ని రంగాల్లో చోటుచేసుకుంటున్న వివక్షతను చట్టాల ద్వారా పరిష్కరించే అవకాశం ఉందని చెప్పారు. ప్రతి ఒక్కరూ మహిళలకు ఉండే హక్కులు చట్టాలు, చట్టాలు తెలుసుకుని పరిష్కరించేందుకు వాడుకోవాలని పిలుపునిచ్చారు. సదస్సుకు అధ్యక్షత వహించిన జన విజ్ఞాన వేదిక నాయకురాలు అరుణ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన జన విజ్ఞాన వేదిక, యుటిఎఫ్, శ్రామిక మహిళ, ఐద్వా నాయకులను అభినందించారు. ఉపన్యాసకులకు జన విజ్ఞాన వేదిక వేమన పుస్తకాలను బహుకరించింది. సదస్సుకు ముందు ఎక్కడమ్మా... గీతానికి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. కార్యక్ర మంలో ఎపి అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు లక్ష్మీదేవి, యుటిఎఫ్ నాయకులు సుజాత రాణి, రూత్ ఆరోగ్య మేరీ, జెవివి నాయకులు సరస్వతి, మౌనిక, ఐద్వా నాయకులు ఐ.ఎన్.సుబ్బమ్మ, జమీల, ఎపి జీబీ నాయకులు శ్యామల, మహిళలు పాల్గొన్నారు.

దేవసాని ఆదిత్యరెడ్డికి సన్మానం



ఆదిత్యరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - కడప

వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన దేవసాని ఆదిత్యరెడ్డిని సోమవారం వైసిపి జిల్లా పార్టీ కార్యా లయంలో పులి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా వైసీపీ కడప జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ గోవిందరెడ్డి శాలువాతో సన్మానించి అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బయోపేతానికి కృషి చేయాలని, విద్యార్థుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా ఆదిత్య రెడ్డికి వారు సూచించారు.

దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - కడప

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పుట్టినరోజు సందర్భంగా కడప పట్టణంలోని పశుసంవర్ధక ఆసుపత్రి సమీపంలో రోడ్డు పక్కన ఉన్న ఒక పేద షూ తయారీదారునికి సోమవారం న్యాయవాదులు బట్టలు బహుకరించారు. అలాగే కూర్చుని పనిచే చాపను కూడా అందజేశారు. కార్యక్రమంలో న్యాయవాది కె.రామ కొండయ్య, సీనియర్ న్యాయవాది, అంబేద్కర్ మిషన్ చైర్మన్ ఎ.సంపత్ కుమార్, బిసి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ పాల్గొన్నారు.

‘అమ్మ... చౌడమ్మ’ వీడియో సాంగ్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కడప అర్బన్

రచయిత చౌడం సూరిబాబు రూపొందించిన ‘అమ్మా... చౌడమ్మ’ వీడియో సాంగ్‌ను శ్రీ మత్ పెద్ద అహోబిల క్షేత్ర తొగటవీర క్షత్రియ నిత్య అన్నదాన సత్రం అధ్యక్షులు పల్లా శేషయ్య, స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ సంగినాదం ఆంజనేయులు, రాష్ట్ర పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పు శంకర్, జిల్లా బిసి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు, డాక్టర్ బండారు శ్రీనివాసులు, డాక్టర్ పట్టెం ప్రత్యూష, డాక్టర్ ముప్పూరివెంకటేశ్వరరావు, శివాంజనేయ ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన పల్లా శేషయ్య మాట్లాడుతూ శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మ చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. ఆమె చరిత్రను చదివి ఇతరులకు తెలపాలన్నారు. శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మ పైన సూరిబాబు పాట రాసి నిర్మించడం అభినందనీయమన్నారు. అనంతరం నాట్య మయూరి మాడ స్పందన శిష్య బృందం ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అతిధులను సత్కరించారు. కార్యక్రమంలో గుండ్లపల్లి ప్రభాకర్, కళ్యా సుధాకర్, పల్లా మురళీ కృష్ణయ్య, గంజికుంట ఈశ్వరయ్య, దర్శకులు జాకట రమేష్, సంగీత దర్శకులు సిహెచ్. బాబు పాల్గొన్నారు.



వీడియో ఆల్బమ్ ఆవిష్కరిస్తున్న పల్లా శేషయ్య, సంగినాదం ఆంజనేయులు



వేంపల్లెలో ర్యాలీ చేస్తున్న ముస్లింలు

కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లును వెనక్కి తీసుకోవాలి

ప్రజాశక్తి - వేంపల్లె

ముస్లింలకు నష్టం కలిగించే వక్ఫ్ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని ముస్లిం మత పెద్దలు డిమాండ్ చేశారు. వేంపల్లె మండల ముస్లిం మైనార్టీ జెఎసి ఆధ్వర్యంలో సోమవారం వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింలు స్థానిక మర్కస్ మసీదు వద్ద నుండి నాలుగు రోడ్ల కూడలి మీదుగా గాంధీ రోడ్డు, మెయిన్ బజార్, గాంధీ వీధి, కడప రోడ్డు మీదుగా అంబేద్కర్ సర్కిల్ వద్దకు జాతీయ జెండాలు, ప్లకార్డులు, ప్లెక్సీలతో నల్ల జెండాలు, బ్యాడ్జీలు తీసుకొని భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి ముస్లింలు పూలమాలలు వేసి, నల్ల చట్టాలను అమలు చేయకుండా ప్రధాని మోడీ చూడాలని విన్నవించారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో ఏర్పాటు చేసిన సభలో మత పెద్దలు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ముస్లింల హక్కులను కాలరాస్తూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారన్నారు. రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 15,16,24,25 ద్వారా మత సంస్థల స్వేచ్ఛను భంగం కలిగించే అన్యాయాలను కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. లౌకిక వాదులంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. పార్లమెంటులో వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసిన ఎంపీ లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, మౌలానాలు, అంబేద్కర్ సేవా సమితి నాయకులు, ముస్లిం ప్రజలు, పాస్టర్లు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు హర్షణీయం

ప్రజాశక్తి - ఖాజీపేట


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ జి.సుబ్బమ్మ

మండల పరిధిలోని బి.కొత్తపల్లె పంచాయతీ కమ్మర కొట్టాలలోని భగత్‌సింగ్ కాలనీలో ఏర్పాటు చేసిన శీతల చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ గంగిరెడ్డి సుబ్బమ్మ సోమవారం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా వైసిపి మైదుకూరు నియోజకవర్గం రైతు విభాగ అధ్యక్షులుజి.నాగిరెడ్డి మాట్లాడుతూ.. వేసవికాలంలో బాటసారులు, ప్రజల దాహార్తి తీర్చడం కోసం చలివేంద్రాలు ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టేం దుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందని పిలుపుని చ్చారు. కార్యక్రమంలో అమ్మ సేవా సమితి సభ్యులు వాగ్దానం శివశంకర్, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మజ్జిగ వితరణ : మండల పరిధిలోని దుంపలగట్టు గ్రామంలో కొలువై ఉన్న మహాకాళి అంకాలమ్మ అమ్మవారి తిరుణాల సందర్భంగా రెండవరోజు సోమవారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా పాటిమీద పల్లె గ్రామంలోని పెద్ద అంకాలమ్మ దగ్గర జాతర సందర్భంగా పంచాయతీ ఉప సర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి భక్తులకు మజ్జిగను అందజేశారు.


బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న మధుసూదనరెడ్డి

ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన

ప్రజాశక్తి - ముద్దనూరు

రాజులగురువాయపల్లెలో నూతనంగా నిర్మించిన గౌరీ శంకర శివాలయంలో సోమవారం చౌడేశ్వరిదేవీ విగ్రహప్రతిష్టాపన వేడుకలను కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిధులుగా నియోజకవర్గ కూటమి నాయకులు భూపేష్ సుబ్బరామిరెడ్డి, మండల నాయకులు డాక్టర్ కటికరెడ్డి మధుసూదనరెడ్డి, యువ నాయకులు కటికరెడ్డి గుణవంతరెడ్డి హాజరయ్యారు. అనంతరం మధుసూదనరెడ్డి ఎడ్ల బండలాగుడు పోటీలను ప్రారంభించారు. సర్పంచ్ రాజుల రాజేశ్వరి, మాజీ సర్పంచ్ చింతా శివరామిరెడ్డి, మండల అధ్యక్షులు రాజుల సురేంద్రనాధ్ రెడ్డి, నాయకులు రాజుల శివశంకర్ రెడ్డి, బాబుల్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

అభివృద్ధిని 'రాచమల్లు' అడ్డుకునే ప్రయత్నం

- ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రొద్దుటూరు అభివృద్ధిలో భాగంగా రోడ్ల విస్తరణ పనులు చేయడం వల్లనే ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని, దాన్ని అడ్డుకునే ప్రయత్నం మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చేయడం ఏమిటని ఎమ్మెల్యే నంద్యాల వరద రాజు రెడ్డి ప్రశ్నించారు. నెహ్రూ రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ కొద్ది రోజులుగా మాజీ ఎమ్మెల్యే రోడ్లపైకి వచ్చి రోడ్ల వెడల్పును చేయనీయబోమని చెబుతుం డడం తోపాటు, తనను వ్యక్తిగతంగా విమర్శిస్తున్నారని పేర్కొన్నారు. రోడ్ల వెడల్పు అనేది ప్రభుత్వం నిబంధనల ప్రకారం చేస్తుందన్నారు. కొర్రపాడు రోడ్డు వెడల్పు పనులు రింగ్ రోడ్ వరకు చేస్తామని ప్రభుత్వం టిడిఆర్ బాండ్లను స్థల యజమానులకు ఇస్తుందన్నారు. నష్టపోయిన వారికి ప్రభుత్వం స్థలం ఇచ్చి ఇళు నిర్మిస్తుందని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే మాజీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు తన గురించి మాట్లాడే అర్హత లేదని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి అన్నారు. ఇప్పటికైనా మాజీ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు అభివృద్ధికి సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య, వద్ది బాలుడు పాల్గొన్నారు.

నవభారత నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ : కలెక్టర్


అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్, సిబ్బంది

ప్రజాశక్తి - కడప/కడప అర్బన్

నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ అని, ఆయన యావత్ ప్రపంచానికి ఆదర్శనీయమని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అభివర్ణించారు. బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమ వారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్ శ్రీధర్ చెరుకూరితోపాటు, జెసి అదితి సింగ్, ఇన్‌ఛార్జి డిఆర్ఓ, శ్రీనివాసులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక కలెక్టరేట్ స్పందన హాలులో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా కలెక్టర్‌తోపాటు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, రాష్ట్ర ఎస్‌సి ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లేశ్, జెసి, ఇన్‌ఛార్జి డిఆర్ఓ, సాంఘిక సంక్షేమ శాఖ డిడిసరస్వతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ అపర మేధావి, విద్యావంతులు అని కొనియాడారు. అంబేద్కర్ త్యాగానికి, కృషికి, మొండి పట్టుదలకు, నిజాయితీకి, నిబద్ధతకు, చిత్తశుద్ధికి, క్రమశిక్షణకు, అకుంఠిత దీక్షాదక్షతకు నిదర్శనం అన్నారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తులో మరో అంబేద్కర్‌గా ఎదగాలన్నారు. ఎస్సి కార్పొరేషన్ పరిధిలోని దళిత భూముల సమస్యను పరిష్కరించి న్యాయం చేస్తామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నవభారత నిర్మాణంలో ఆయన పోషించిన పాత్ర విశేష మైనదన్నారు. తన మేధస్సుతో భారత జాతి నిర్మాణానికి మార్గదర్శనం చేసిన మహనీయుడని అన్నారు. జెసి మాట్లాడుతూ భారత రాజ్యాంగ పరిరక్షణకు భారతీయ పౌరుడిగా కృషి చేయడం మన బాధ్యత అని గుర్తు చేశారు. సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, మైనారిటీ, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి డాక్టర్ వి.బ్రహ్మయ్య మాట్లాడుతూ "దువ్వ అవేది ప్రగతికి ప్రధాన మెట్టు అన్నారు. అన్ని వర్గాల వారికి అవసరమైన అవసరాలు, హక్కులను పొందుపరిచిన రచించిన రాజ్యాంగ గ్రంథం. భవిష్యత్తరాలకు కూడా మార్గదర్శం అని గుర్తు చేశారు. అంతకు ముందు పరిధిలోని అంబేద్కర్ జీవిత విశేషాలను తెలిపే వివిధ పుస్తకాలు, పత్రికలు, చిత్రాల గ్యాలరీని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో పలు పురు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, కలెక్టరేట్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **ఎస్‌పి కార్యాలయంలో..** భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎఆర్‌డిఎస్‌పి శ్రీనివాసరావు, ఆర్‌ఐలు ఆనంద్, వీరేష్, శ్రీశైల రెడ్డి, టైటాస్, శివరాముడు, ఆర్‌ఎస్‌ఐలు, పోలీస్ అధికారుల సం ఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, ఈ.సి మెంబర్ ఏప్రిన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అసమానతలు ఉన్నంత వరకూ ఉద్యమాలు ఉంటాయి

- సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్

సమాజంలో అసమానతలు ఉన్నంతవరకు ఉద్యమాలు ఉంటాయని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ పేర్కొన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కడప ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని అప్రకటితంగా అమలు చేయకుండా బిజెపి ప్రయత్నిస్తోందని విమర్శించారు. దేశంలో లాల్ నిల్ ఐక్యత ఉద్యమాలు అవసరం ఉందని తెలిపారు. భారత రాజ్యాంగ లౌకిక నిర్మాణం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి ఎ.రామ్మోహన్, జిల్లా కమిటీ సభ్యులు బి.దస్తగిరి రెడ్డి, కులవక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.జకరయ్య, జిల్లా అధ్యక్షులు రఘు, కె.వి.పి.ఎస్ నాయకులు నరసింహ, శేఖర్ పాల్గొన్నారు. **టిఎన్ఎస్ఎఫ్ వైవీయూ ఆధ్వర్యంలో..** భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్, వైవీయూ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు భరత్ సింహా, అమృత్ ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో టి ఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫరీద్, అక్షయ్, రవి, తిరుమల రాజు, గిరి ప్రసాద్, అమృత్, ప్రవీణ్ పాల్గొన్నారు. **వైసిపి ఆధ్వర్యంలో..** నవభారత నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యావత్తు ప్రపంచానికే ఆదర్శప్రాయం అని మాజీ ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా, వైసిపి కడప జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి అన్నారు. వైసిపి సెల్ జిల్లా అధ్యక్షులు సింగమాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి, అనంతరం వైసిపి జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు కార్యక్రమంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. **కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..** సమాజంలో సమానత్వాన్ని స్థాపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్, డి. విజయ జ్యోతి పిలుపునిచ్చారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కడప ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారుజ కార్యక్రమంలో కడప అసెంబ్లీ సమన్వయకర్త బండి జకరయ్య, పిసిసి ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, మూరతోటి విజయకుమార్, మామిళ్ళ బాబు, రహమతుల్లా ఖాన్, ముబారక్ బాషా, రఫీ ఖాన్, చిన్న కుల్లాయప్ప, సంజయకాంత, గౌస్ పీర్, శిఖామణి పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ జయంతి సందర్భంగా కడప నగరంలో ఆంధ్రప్రదేశ్ ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయిస్, కడప అంబేద్కర్ రిస్టులు, విద్యార్థి సంఘ నాయకులు సంయుక్తంగా జై భీమ్ ర్యాలీ నిర్వహించారు. కడప స్టేట్ గెస్ట్ హౌస్ నుంచి ఆర్‌టిసి ఆర్టిసి బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కె.వి.రమణ, ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బాబుమోజస్, గెజిటెడ్ ఆఫీసర్స్ జిల్లా అధ్యక్షులు వై.రాజశేఖర్, జనరల్ సెక్రెటరీ అనిల్ కుమార్, ఉద్యోగ సంఘ నాయకులు రాజన్న, వేణుగోపాల్, డాక్టర్ గురువయ్య, డాక్టర్ సుబ్బరాయుడు, డాక్టర్ దాము, నాగ రాజు, గరుడయ్య, గుర్రాలు గోపాల్, విద్యార్థి సంఘ నాయకులు పాల్గొన్నారు. **కడప ప్రభుత్వ పురుషుల కళాశాలలో..** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారున. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ అంకాల నాగరాజు, శివరామకృష్ణ, రమేష్ యాదవ్, అధ్యాపకులు డాక్టర్ సుబ్బయ్య, డాక్టర్ సుందరేశ్వర రావు, డాక్టర్ మధుసూదన, డాక్టర్ హజరత్ అయ్యా పాల్గొన్నారు. **కెవిపేరెంట్స్ ఆధ్వర్యంలో..** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన ఆశయ సాధనలో ఆర్‌టిసి బస్టాండ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద మన అసోసియేషన్ ట్రెజరర్ జితేంద్ర,రూట్ 5 కన్వీనర్ శాంసన్ అనిల్,కో కన్వీనర్ శేఖర్ నన్నయ్య నివాళులర్పించారు. **ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వేడుకలు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరుమామిళ్ల మండలంలోని ఇందిరానగర్‌లో నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎస్ఎఫ్ఐ రవికాంత్, ప్రవీణ్, వి.బాబు, యువ కులు జైపాల్, విజయ్ సుధాకర్, బాబు పాల్గొన్నారు. **అట్లూరు :** మండల కేంద్రంలోని క్రాస్ రోడ్డు వద్ద సిపిఎం కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ బీమ్ రావ్ అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిం చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి, చాంద్ బాష .అట్లూరు మండల సిపిఎం పార్టీ కార్యదర్శి ఇ. రమణయ్య సిపిఎం నాయకులు స్వప్న ,లతమ్మ ,వెంకట సుబ్బయ్య ,ప్రశాంత్ బాబు సునీల్ కుమార్,సుధాకర్,పాల్గొన్నారు **పులివెందుల టౌన్ :** డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పులివెందుల మున్సిపాలిటీ వైసిపి ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఉపాధ్యక్షులు పార్నపల్లి కిషోర్ ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్ చేసి జై భీమ్ ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గోటూరు చిన్నప్ప, పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి, ఎస్సీ నాయకులు కోళ్ల భాస్కర్, కృష్ణమూర్తి, సూరి, గోపాల్, కోలా ప్రసాద్, వైసిపి సీనియర్ నాయకులు కోడి రమణ, రాష్ట్ర బూత్ కమిటీ కార్యదర్శి చంద్రమౌళి, కో-ఆప్షన్ చంద్రమౌళి, రంగాపురం మధు, విజయ్‌భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు **ముద్దనూరు :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ ముకుందరెడ్డి, మేజర్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బోనం సరళ, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనరసింహులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. వైసిపి కార్యాలయంలో మండల అధ్యక్షులు నడమల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో, కొత్తకొట్టాల వీధిలోని ఎస్సీ కాలనీలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మద్దిక్రి గంగులయ్య, దర్శనం బాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. **వేంపల్లె :** అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని టిబిపిహెచ్ఎల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. నాలుగు రోడ్ల కూడలిలో టిడిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, మాజీ జడ్పీటీసీ డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ వెంకటయ్య, యుగంధర్, నిమ్మకాయల దర్బారు పాల్గొన్నారు. **ఎర్రగుంట్ల :** నాలుగు రోడ్ల కూడలిలో అంబేద్కర్ జయంతి సందర్భంగా జనసేన జమ్మలమడుగు నియోజకవర్గ కో-ఆర్డినేటర్ దేరంగుల జగదీష్ నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎర్రగుంట్ల మార్కెట్ యార్డు చైర్మన్ నాగరాజు, జై భీమ్ రావు పార్టీ జిల్లా అధ్యక్షుడు పల్లేటి చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు సుధాకర్, కిషోర్, రాజ్‌కుమార్, అనిల్ కుమార్ పాల్గొన్నారు. **చాపాడు :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్ర మంలో ఎంపీడీఓ కార్యాలయం రామానుజం, టైపిస్ట్ రాజన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు కర్నా మాదిగ, ప్రజలు పాల్గొన్నారు. **మైదుకూరులో..** మైదుకూరు నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షులు ఎద్దుల వసంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉబ్బరపు సురేష్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, టిడిపి నాయకులు ధనపాల జగన్, జిల్లా అధ్యక్షులు చెవుల తిరుపాల్, అధికార ప్రతినిధి రాజశేఖర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శ్యామ్, ఉపాధ్యక్షులు పవన్, సునీల్, మండల అధ్యక్షులు జె.ఓబులేష్, దువ్వూరు మండల అధ్యక్షులు వినోద్, ట్రెజరర్ ఓబులేష్, ధవనం శీను, నాగులరపు శేఖర్, ఉప్పలపాటి కుమార్, పిల్లి సుబ్బయ్య, శంకర్, రాజేష్ పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** నందిని క్లాత్ మార్కెట్‌లో మహాజనరాస సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షులు రామవరం చంద్రశేఖర్, రాష్ట్ర నాయకులు ఎర్రన్న, బీసీ సంక్షేమం నాయకులుకృష్ణయ్య, రామాంజనేయులు, తిరుపతయ్య, అనంతయ్య సుబ్బరాయుడు, వెంకటేష్, భాస్కర్, చిన్నయ్య నారాయణ వెంకట శివ, నాగేష్, చంద్ర పాల్గొన్నారు. దళిత నాయకుడు మోషే, పూసల ఏసేపు, పందిటి మోహన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళలర్పించారు. ప్రకాష్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సీఎస్టీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తలారి పుల్లయ్య, దళిత సైన్యం రాష్ట్ర అధ్యక్షుడు గాలిపోతుల సుదర్శన్, రాష్ట్ర అధ్యక్షుడు యర్రగుడి చంద్రబాబు, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి తలారి రమేష్, స్టేట్ సెక్రటరీ మేకల వెంకటన్న,చిన్న, తలారి ఓబులేసు, ప్రవీణ్, జర్మియా పాల్గొన్నారు. పబ్బద్ది డేవిడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. మాల మహానాడు కడప జిల్లా అధ్యక్షులు జేష్టది భాస్కర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. సూపరింటెండెంట్ ఆనంద్ బాబు, జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు రాజేష్, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు జె పవన్, ప్రొద్దుటూరు తాలూకా అధ్యక్షుడు జే స్వరూప్, అహరోన్, సన్నా, రామ్, అరుణ్, రాబర్ట్ రాజు, ఏ గ్రామ్, శివ, వెంకట నాగేంద్ర పాల్గొన్నారు. **సింహాద్రిపురం :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను ఎంపిడిఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ షరీఫ్, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ నాగేశ్వరరావు, డిటి శ్రీహరి బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు. **చక్రాయపేట :** చక్రాయపేట సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్‌లో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. దళిత బహుజన శ్రామిక యూనియన్ జిల్లా కన్వీనర్ ఎం.ఏసోబు, మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. సమావేశానికి కడప అడ్వకేట్ రమేష్, అంబేద్కర్ సేవా సమితి ఆంజనేయులు, ఆర్టీసీ డిపార్ట్మెంట్ ఎస్ రామచంద్ర, వైఎస్ఆర్ జిల్లా బీసీ కన్వీనర్ ఇందుకూరు శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ పెద్దరామయ్య, ఉత్తమ వార్డెన్ అవార్డు సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం వార్డెన్ కేశవులు, మండల కమిటీ ఎండి భాస్కర్, బాబు, నాగేశ్వర, ఎంవి కిరణ్, రమణ, ఎస్సీ, బీసీ హాస్టల్ విద్యార్థులు సంఘ సభ్యులు పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** ఎమ్మార్పీఎస్ దాని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నియోజకవర్గ ఇన్‌ఛార్జి వై.చిన్నయ్య, సీనియర్ నాయకులు సుబ్బగాళ్ల నరసింహులు, బొంతల ఓబులేసు, వెంకటసుబ్బయ్య, పుట్టా రవి, గుర్రప్ప, టిడిపి నాయకులు రమణారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, నాగేంద్ర యాదవ్, మల్లికార్జున, దళిత నాయకులు సంతోష్, ఫిలిప్, మంత్రి శీను, శంకర్, ప్రసాద్, ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రతాప్, మురళి, ఆంజనేయులు, చందు, ఉద్యోగ సంఘాల నాయకులు కె.ఓబులేసు, కె.బాల ఓబయ్య, ఆర్.రామన్న, మబ్బు గురుస్వామి, ఎన్‌సి ఓబులేసు, బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి నాయకులు నల్లప్ప, సాయి, ఆదిత్య పాల్గొన్నారు. **జనసేన ఆధ్వర్యంలో..** జనసేన జమ్మలమడుగు కో-ఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున, నేతలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. **డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో..** జిల్లా కార్యదర్శి శివకుమార్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎల్లయ్య, తులసిశ్వర్ యాదవ్, పట్టణ ఉపాధ్యక్షుడు సుబహాన్, నాయకులు ప్రసాద్ రెడ్డి, శ్రీమన్నారాయణ, కృష్ణారెడ్డి అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. **సిఐటియు ఆధ్వర్యంలో..** జమ్మలమడుగు సిఐటియు పట్టణ అధ్యక్షుడు జి. ఏసుదాస్, కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి బాలం సుబ్బరాయుడు సిఐటియు పట్టణ ఉపాధ్యక్షుడు ఏ.వినయ్‌కుమార్, అబ్రహం, పట్టణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు శేఖర్, నాగన్న, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు దస్తగిరి, పురుషోత్తం, ఆటో రంగం నాయకులు, మున్సిపల్ రంగం నాయకులు మైకేల్, రవి అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పాముల బ్రహ్మానందరెడ్డి, నాయకులు అంబేద్కర్‌కు నివాళులర్పించారు. **ప్రభుత్వ ఉద్యోగుల ఆధ్వర్యంలో..** సెలవు దినం కావడంతో జమ్మలమడుగు పట్టణంలో ఉన్న అధికారులు, టీచర్లు, సిబ్బంది అంబేద్కర్‌కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. **ప్రొద్దుటూరు :** రాజ్యాంగ విలువలను కాపాడటమే అంబేద్కర్‌కు మనమిచ్చే నిజమైన నివాళి అని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నజీర్ అన్నారు. పాత బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జిలానిబాషా, పాముల బ్రహ్మానందరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి అని సిపిఎం పట్టణ కార్యదర్శి సత్యనారాయణ అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక సిపిఎం కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సిఐటియు కార్యదర్శి విజయకుమార్, డివైఎఫ్ఐ కార్యదర్శి విశ్వనాథ్, మేరీ, బాబు, హేమంత్, సిపిఎం నాయకులు డేవిడ్, సుబ్బలక్ష్మి, దివ్య పాల్గొన్నారు. **బ్రహ్మంగారిమఠం :** బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సిపిఎం నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్‌కుమార్, ఎంఆర్‌పిఎస్ నాయకులు జ్ఞానేశ్వర్ రావు, జూనియర్ కాలేజి ప్రిన్సిపల్ చంద్రశేఖర్, నారాయణ, అంకిరెడ్డి, చలపతి, అధ్యాపకులు జగన్, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజశేఖర్, ఎస్ఎఫ్ఐ నాయకులు అరవింద్, హరి, ఆంథోనీ, మల్లికార్జున పాల్గొన్నారు.



కడపలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఆరోగ్యానికి మేలు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఆరోగ్యానికి మేలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి సి భూపేష్ సుబ్బరామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వాటి ఉత్పత్తుల స్టాల్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా భూపేష్ సుబ్బరామిరెడ్డి సందర్శించి ప్రకృతి వ్యవసాయంపై ఆరా తీశారు. పండించిన కూరగాయలు. ఆకుకూరలు కొనుగోలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజలు ఈ స్టాల్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లాలని ప్రభుత్వం కూడా ప్రోత్సహిస్తోందన్నారు. ఎంటి శ్యామ్ మాట్లాడుతూ డిపిఎం ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ఈ స్టాల్‌ను ఏర్పాటు చేస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జమ్మలమడుగు మండల ఏపీసీఎన్ ఎఫ్ఎల్-1 బాల నారాయణ, ఎల్-2 రమేష్, ఐసిఆర్‌పి రాజేశ్వరి పాల్గొన్నారు.


ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను కొనుగులు చేస్తున్న భూపేష్‌రెడ్డి

కార్యకర్తలంతా ఐక్యంగా ఉండాలి


మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి తాళ్లపల్లె మహేశ్వర్‌రెడ్డి

ప్రజాశక్తి - చక్రాయపేట

ఎలాంటి మనస్పర్థలు లేకుండా కార్యకర్తలంతా ఐక్యంగా ఉండాలని టిడిపి మండల ఇన్‌ఛార్జి తాళ్లపల్లె మహేశ్వర్‌రెడ్డి కోరారు. మండలంలోని సురభి గ్రామం నాగుల గుట్టపల్లెలో తన నివాసంలో సోమవారం టిడిపి కార్యకర్తలతో ఆయన విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తేవాలన్నారు. ఉపాధి కూలీలకు ప్రతి ఒక్కరికి పని కల్పించి చేయూతనివ్వాలని ఫీల్డ్ అసిస్టెంట్ తెలిపారు. పార్టీ, కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఎద్దుల చంద్ర, సురభి గ్రామం ఉప సర్పంచ్ దాసరి ఆంజనేయులు, రామాంజల్‌రెడ్డి, దాసరి రామకృష్ణ, సత్తార్, టిడిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన ఉండాలి

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : అగ్నిప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా అగ్నిమాపక సహాయ అధికారి రఘునాథ్ తెలిపారు. స్థానిక ప్రొద్దుటూరు అగ్ని మపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలను సోమవారం ఆయన ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మార్తల సుధాకర్‌రెడ్డి ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా వారు మాట్లాడారు. అనంతరం అగ్నిమాపక వస్తువుల ప్రదర్శన నిర్వహించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి - లింగాల

మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆశాఖ అధికారి రమేష్ బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు లింగాల 33 కెవి లైన్ మరమ్మతులు కారణంగా లింగాల, చిన్న కుడాల, రామన్నూతలపల్లె, గుణకణపల్లె సబ్‌స్టేషన్ విద్యుత్ సరఫరాలో అంత రాయం ఏర్పడుతుందన్నారు. ప్రజలు, రైతులు సహకరించాలని ఆయన కోరారు.

పాఠశాలల విలీనం ఆపాలి

- యుటిఎఫ్ జిల్లా సహా అధ్యక్షుడు వై.రవికుమార్

ప్రజాశక్తి - చాపాడు

యూటిఎఫ్ ఆధ్వర్యంలో మైదుకూరులో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలపైన నిరసన తెలిపారు. యూటిఎఫ్ జిల్లా సహాధ్యక్షుడు వై.రవికుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తున్నామని చెప్పుకునే నేటి రాష్ట్ర ప్రభుత్వం ఆయన ఆశయాలకు తూట్లు పొడుస్తూ బలవంతంగా పాఠశాలలను విలీనం చేస్తున్నారన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు విద్యను దూరం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డిఎస్‌సి వెంటనే ప్రకటించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి పాఠశాల విద్యను బలోపేతం చేయాలని కోరారు. నిరసనకు సిఐటియు నాయకులు షరీఫ్, అవాజ్ నాయకుడు ఖాదర్‌బాషా, ఎమ్మార్పీఎస్ నాయకులు జీవన్ మద్దతు ప్రకటిం చారు. యూటిఎఫ్ నాయకులు గంగులయ్య, వనమాల రాము, రామకృష్ణ, తిరుపాలయ్య, లక్కినేనీ బాబు, వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, వారి కోర్టులో..
OS No 148/2024

బిట్వీన్
తూళ్లూరి శివయ్య ...వాది
మరియు
1)జానపాటి హరనాధ్ మరియు తదితరులు. ...ప్రతివాదులు

1) జానపాటి హరనాధ్ తండ్రి సింగారయ్య స్వామి, డోర్ నెం. 7/746, యస్.వి.ఎన్ రోడ్, పొద్దుటూరు, కడప జిల్లా.
2) జానపాటి రవీంద్రనాథ్, తండ్రి సింగారయ్య స్వామి, డోర్ నెం.3-650/1ఎ, ఉండవల్లి గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరు.

పై నెంబరు దావాను వాది ప్రతివాదులు వ్రాసిన ఎగ్రిమెంట్ 31-8-2015వ తేదీ రిజిష్టరు చేయమని కోరగా ప్రతివాదులు రిజిష్టరు చేయుటకు నిరాకరించి నందున వాది పై కోర్టు నందు ప్రతి వాదులు రిజిష్టరు చేయమని కోరుతూ దావాను దాఖలు చేయగా ప్రతి వాదులు శ్రీ కోర్టువారు పంపిన నోటీసు తీసుకొనక కాలయాపన చేయుచున్నారనియు కావున మీరు ది. 21-04-2025 న మీరు స్వయముగా కానీ లేదా మీ వకీలు ద్వారా కానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు ఉన్న యెడల తెలపవలయును. లేనిచో పరోక్షముగా తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం
వాయిదా ది.21-04-2025

ఇట్లు
కందేపు కృష్ణమూర్తి,
వి.సాంబశివరావు,
న్యాయవాదులు,
శ్రీకాంప్లెక్స్, నరసరావుపేట.
పల్నాడు జిల్లా.

మహారాజశ్రీ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) గారి కోర్టు, కదిరి
O.S. No:894/2022

Between:
పోలుపోయిన తులసి ...వాది
మరియు
పి.సత్యవిజయం ...ప్రతివాది

ప్రతివాది అయిన పి.సత్యవిజయం హాజరు కొరకు

పి.సత్యవిజయం, S/o పి.చెన్నయ్య, పెద్ద చిప్పాలి గ్రామం, కమలాపురం మండలం, వైయస్సార్ కడప జిల్లా అయిన నీకు ఇందుమూలముగా తెలియజేయడము ఏమనగా పై కోర్టులో నీపైన పోలుపోయిన తులసి, W/o పి.జగదీశ్ బాబు, D.No:1-931, ముదిగుబ్బ గ్రామం మరియు మండలం శ్రీ సత్యసాయిజిల్లా అను వాదికి రావాల్సిన ప్రామిస్సరీ నోటు బాకీ రాబట్టుటకు పై కోర్టులో దావా దాఖలు చేసినారు. కావున పై దావాలో నీ హాజరు కొరకు పై కోర్టువారు 05-05-2025 వ తేదీ వాయిదా వేసినారు. కావున సదరు తేదీన నీవు స్వయంగా గాని లేక నీ ఉత్తర్వులు పొందిన వకీలు ద్వారాగాని హాజరు అయ్యి ఏవైనా ఆక్షేపణలు వున్నచో నీవు తెలుపవలెను.అట్లు తెలుపని పక్షంలో పై దావాను పై కోర్టువారు నీ పరోక్షమున తీర్మానించుదురు అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా: 05-05-2025
స్థలం:కదిరి

ఎన్.సత్యనారాయణగుప్త,B.Sc, B.L
వాదితరుపు వకీలు, కదిరి.
సెల్.నెం:7013412836.